
# పుట్టుమచ్చ



వి. అమ్మాజి

రాధ అప్పుడే ఆఫీసునుంచి వచ్చి సోఫాలో కూర్చుని ఆలోచిస్తుంది.

కాలేజీనుంచి వచ్చిన నీరజ ఏమిటి అక్కా అలా కూర్చుంది అని అనుకొని అక్కా అంది.

రాధ ఉలిక్కిపడి చూచింది

"ఏమిటక్కా అలా వున్నావు" అంది నీరజ.

దీర్ఘాలోచనలో ఉన్న రాధ తేరుకుని, 'నేను మొదట ఆఫీస్‌కు వెళ్ళినప్పుడు ఆఫీసర్ మీ పేరు రాధకదూ అంటూ తల ఎత్తి నా ముఖమువంక చూచి నా బుగ్గమీద పుట్టుమచ్చని ఒక్క క్షణం చూదాడు. ఆ తరువాత నా కళ్ళలోకి చూచి మిమ్మల్ని ఎక్కడో చూదాను అన్నారు. కానీ నాకు అతనిని ఎప్పుడూ చూచిన గుర్తు లేదు. అదే చెప్పాను నావంక ఎప్పుడూ అలాగే చూస్తారు. నవ్వుతూ మాట్లాడతారు మళ్ళీ ఎవరితోనూ అలా ఉండరు. అందుకని ఆఫీస్‌లో అందరూ గుస గుసలాడుతున్నారు. నాకు ఉద్యోగము చేయ బుద్ధి కావటం లేదు అందుకని రిజైన్ ఇచ్చి వచ్చాను" అని చెప్పింది రాధ

'ఆఫీస్‌లో ఎవరో ఏదో అన్నారని రిజైన్ ఇవ్వటం ఏమీ బాగా లేదు. అసలు అతను ఎందుకు అలా చూస్తున్నాడో అడిగి తెలుసు కోవలసింది' అంది నీరజ.

'ఎందుకులెద్దూ ఇక అతనికి కనిపించేపని లేదుగా"

అలా ఎందుకు ఊరుకోవాలి రేపు సాయంత్రం పార్టీకి పిలుపు నీకు భయంగా ఉంటె నే అడుగుతాను' అంది నీరజ

రాధ అందుకు ఒప్పుకోలేదు "ఎందుకొచ్చిన గొడవ మనకి ఉద్యోగము లేకపోతే జరగదని బాధ లేదుగా, నేనూ ఉద్యోగం సరదాగా నీ కోసం చేస్తున్నాను, నాకు చదువు సరదా అయ్యింది. ఇక చాలుబాబూ'

వీరు ఇలా మాట్లాడుకుంటుండగా వారి నౌకరు వచ్చి 'రాధమ్మగారూ మీ కోసం ఎవరో అయ్యగారు వచ్చారు" అని చెప్పాడు. క్రిందికివెళ్ళింది రాధ. రాధవెంట నీరజకూడా వెళ్ళింది.

డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని గోడలకు వ్రేలాడుతున్న ఫోటోలుచూస్తూ కూర్చున్న ఆఫీసర్‌ని చూచి అదిరిపడిందిరాధ. నోటమాట రాక గుడ్లప్పగించి చూస్తున్న రాధను ఎవరక్కా అని అడిగింది నీరజ. అప్పుడు తెప్పరిల్లింది రాధ.

చప్పుడుకి ఇటు చూసిన ఆఫీసర్ నమస్తే అన్నాడు.

రాధ, నీరజ నమస్తే అన్నారు. 'మా ఆఫీసర్ గారు "మా పెద్దమ్మ కూతురు నీరజ. ఇక్కడే కాలేజీలో చదువుతుంది అని నీరజను ఆఫీసర్‌కి పరిచయం చేసింది

"మీ గురించి ఇప్పుడే అనుకుంటున్నాము' అంది నీరజ.

'మీరెందుకు రిజైన్ ఇచ్చారని అడిగాడు రాధను.

'ఇవ్వకేం చెయ్యమంటారు. తమరివల్లనే మా అక్క రిజైన్ ఇచ్చింది' అంది నీరజ కోపంగా.

"నా వల్లనా."

రాధ ఇద్దరివంకా భయం, భయంగా చూస్తోంది.

మీరు మా అక్కవంక ఎందుకు అలా చూడాలి' అని నీరజ సూటిగా ప్రశ్నించింది,

అప్పుడతను అర్థంచేసుకొని మిమ్మల్ని చూస్తుంటె అనూ జ్ఞాపకము వచ్చేది. మీతో మాట్లాడుతున్నా అనూతో మాట్లాడుతున్నట్టే ఉండేది. అందుకే అలా చూసేవాణ్ని' అని చెప్పాడతను.

ఆమె ఎవరు అని అడిగారు నీరజ రాధ ఒక్కసారే.

ఆమె ఎవరో చెప్పాలంటె నా కథ చెప్పాలి అన్నాడతను. చెప్పండి వింటాం అన్నారిద్దరూ.

నా పేరసలు వేణుగోపాల్. నేను పుట్టగానే అమ్మ చనిపోయింది మా అమ్మ పోయిన దిగులుతో మా నాన్న నన్ను మా మామయ్యగారి ఇంటి దగ్గర వదలి దేశాంతరము వెళ్ళి పోయారు.

---

ఉపయోగం వుంది.

క్రమోచితమైన విశ్రాంతి కూడా అవసరం, ఒక్క 30 నిముషాల మెదడుకి విశ్రాంతినిచ్చినవారు 50-55 శాతం సమాచారం వప్ప చెప్ప గలిగితే ఆ సమయంలో విషయాంతరం చదువుతుండిన వారు 25 శాతం మాత్రమే వప్ప చెప్ప గలిగేరు.

నీ జ్ఞాపకశక్తి నెప్పుడూ తాజాగా, చురుగ్గా వుంచు వట్టినే వల్లించడంకన్న నువ్వు చదివింది స్వంతమాటలలో చెప్పడం ఎక్కువ లాభకరం ఒకవిషయం చదివేక మనస్సులో మననంచేసుకో. వెంటనే గుర్తురాకపోతే పుస్తకంలోకి తొంగి చూడకు, ప్రయత్నించు. కాని అది మరీ అతి చేయకు. అలిసిపోతావు. మూడు నిముషాలలో గుర్తురాకపోతే పుస్తకంలోకి చూడడం అవసరమని పరిశోధనలవలన తేలింది.

జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకో. పద్యాలు జ్ఞాపకం వుంచుకో. ఇదిచాల ఉపయోగకరం. అనుబంధాలతో జ్ఞాపకాలు పెంచుకో.

ఒకటి గుర్తుంచుకో. 20 21 ఏళ్ళవరకూ జ్ఞాపకశక్తి పెరుగుతుంది 40 45ఏళ్ళవరకూ నిలకడగా వుంటుంది. తర్వాత క్షీణిస్తుంది. కాన, కాలం వ్యర్థం చెయ్యకు. మనకున్న వస్తుగత జ్ఞాపకాలలో 70 శాతం 25 ఏళ్ళలోపున లభించిన సమాచారం దావతేనని కొందరు నిపుణులు చెప్తారు. విశుద్ధ తార్కిక జ్ఞాపకాలకు వయస్సుతో సంబంధంలేదు.

★

మామయ్యగారికీ అప్పటికి పిల్లలు లేరు. మొదట నన్ను బాగానే చూచారు. తరువాత అత్తయ్య నన్ను చూసి విసుక్కున్నది. మావయ్య నన్ను ప్రేమగానే చూచేవాడు. నన్ను బడిలో వేశాడు. అత్తయ్యకు అది ఇష్టం లేదు. ఇలా వుండగా అత్తయ్యకు కూతురు పుట్టింది. అనూరాధ అని పేరు పెట్టారు. రాధ అని పిలచేవారు. నేను అనూ అని పిలిచే వాడను. బడి నుండి రాగానే అనూని ఎత్తుకొని ఆడించేవాడిని. తన పనికి అడ్డం రాకుండా ఎత్తు కుంటున్నాని అత్తయ్య కూడా ఏమీ అనేదికాదు. అనూ తెల్లగా, బొద్దుగా, బుగ్గమీద పెసరబద్దంత పుట్టుమచ్చతో, పెద్ద పెద్ద కళ్ళతో అందంగా ఉండేది. మావయ్య మటుకు పెళ్ళాన్ని ఇప్పుడే క్రిందికి దించడంలేదేమిరా అని ఎగతాళి చేసే వాడు. అత్తయ్య ముఖము ముడిచేది. ఇలా నాలు గేళ్ళు గడిచాయి, అనూ కొంచెము పెద్దది అయింది. మాటలు ముద్దుముద్దుగా అంటూ ఉండేది. నన్ను బావా, బావా అంటూ వదిలేది కాదు. నేను బడినుంచి రాగానే ఎత్తుకొమ్మని ఎగ బడేది అత్తయ్య నన్ను ఇంటిల' పని చెప్పి చేయించేది. మావయ్య చూస్తే ఊరుకునేవాడు కాడు. 'చదువుకో పోరా' అని పంపించేవాడు. ఇలా ఉండగా ఒకరోజు మావయ్య అత్తయ్యతో మన వేణుని పట్నం పంపి చదువు చెప్పిద్దాం అన్నాడు. అప్పుడు అత్తయ్య కోపంగా ఏమీ అవ సరంలేదు. పొలం పనులలో పెట్టండి. ఇప్పుడు చదువు చెప్పిస్తే చాల డబ్బు ఖర్చు అవుతుంది అంది.

అప్పుడు మావయ్య 'ఆస్తి అంతా వాడికేగదా. మన అమ్మాయిని ఎట్లాగు వాడికి యిచ్చి పెళ్ళి చేస్తాముకదా. అందుకని ఇద్దరిని చదివించి పెళ్ళి చేస్తే చిలకా గోరింకల్లా ఉంటారుఅన్నాడు. అందుకు అత్తయ్య కోపంగా దిక్కు, మొక్కు లేని వాడికిస్తే నా పిల్ల ఏమి సుఖపడుతుంది నా కంఠములో ప్రాణం ఉండగా నేను ఒప్పుకోను వాడిని ఏమీ చదివించ వద్దు పొలం పనులలో పెటండి. మీకు సహాయ ముగా ఉంటాడు అంది. వాడిని పాలేరులా చూడ మంటావన్నమాటఅని అత్తయ్యను లాగిలెంపకాయ కొట్టాడు మావయ్య. అత్తయ్య ఏడుస్తూ పడుకుంది ప్రక్క గదిలో ఉన్న నాకు వారి మాటలు వినిపిస్తు న్నాయి. నా వలన అత్తయ్య, మావయ్య పోట్లాడు కోవటం నాకు చాల బాధ కలిగింది. నాకు మా అమ్మ, నాన్న ఉంటె ఇలా జరిగేది కాదుగదా అని ఏడుస్తూ పడుకున్నాను. కాని నాకు నిదుర పట్ట లేదు నా బాధ ఎవరికి చెప్పను నాకు ఎవరు ఉన్నారు. నేను ఆ ఇంటిలో నుంచి వెళ్ళిపోతే ఈ గొడవ ఉండదు కదా! అని ఆలోచించి బయటకు వచ్చాను అప్పుడే తెలతెల వారుతుంది నేను తిన్నగా రైల్వే స్టేషన్‌కి వచ్చి అప్పుడే బయలు దేరబోవుచున్న రైలు ఎక్కాను ఒకమూలకూర్చుని ఏడుస్తుంటే ఒకతను ఎందుకు బాబూ ఏడుస్తున్నావు అని ఆప్యాయంగా అడిగారు నేను చెప్పక వెక్కివెక్కి ఏడ్చాను. అతను నన్ను బుజ్జగించి సంగతి తెలుసుకొని వారింటికి తీసుకెళ్ళారు. వారికి పిల్లలులేరు. వారిని అమ్మా, నాన్నా అంటూ వారిలో అమ్మని, నాన్నని చూసుకున్నాను. వారు నన్ను చదివించి ఇంతవాడిని చేశారు. వారి ఋణం ఎప్పుడు తీర్చుకుంటానో ఆయనే గనుక నన్ను వారింటికి తీసుకెళ్ళకపోతే నేనేమయి పోయే వాడినో తలచుకుంటె ఒళ్ళు జలదరిస్తుంది. రాధాదేవిగారిని మొదట చూచినప్పుడు నాకు అనూ జ్ఞాపకము వచ్చింది. ఆబుగ్గమీద పుట్టుమచ్చ, ఆకళ్ళు అలాగే ఉన్నాయి అందువలన మీతో అలా ఉన్నాను. మీకు చాల బాధ కలిగించాను. క్షమిం చండి అన్నాడు వేణు.

అప్పటివరకు అతనినే చూస్తూ అతని కథ వింటున్న నీరజ, రాధలు 'మీరే మమ్ములను క్షమించాలి. తెలియక మిమ్ములను చాల బాధ పెట్టాము అన్నారు ఒక్కసారే.

ఇంతలో బాబూ వేణూ అంటూ వచ్చి కౌగ లించుకున్నాడు రాధనాన్నగారైన కామయ్యగారు

ఈ హఠాత్ పరిణామానికి కరంట్‌షాక్ తిన్న వాడిలా కొంచెము జరిగి అతనినే చూస్తూ ఉన్నాడు వేణు.

"ఏరా నన్ను గుర్తు పట్టలేదటరా. నేను నీ మావయ్యను. అని అవునులే నీవు ఎప్పుడో చిన్నప్పుడు చూచావు అప్పటికి, ఇప్పటికి నాలో చాల మార్పువచ్చి ఉంటుంది. నేను ఇప్పుడు ముసలాడిని అయ్యానయ్యో నీవు నన్నేమి గుర్తు పడతావు నేనయితా నీ కథ వినకపోతే నిన్నుగుర్తు పట్టేవాడిని కాదేమో అని చెప్పగానే మావయ్యా అంటూ కౌగలించుకున్నాడు సంతోషంతో వేణు

'ఎన్నాళ్ళకి చూచాను మావయ్యా నిన్ను. నేను ఒకసారి మన ఊరు వస్తే మీరు అక్కడలేరు" అన్నాడు వేణు.

"నీవు ఇలు వదలి వెళ్ళిన తరువాత నేను నీ కోసం చాల ఊళ్ళు గాలించాను. నీవు కనిపించలేదు. ఇక ఇంటికి వచ్చేటప్పటికి మీ అత్తయ్య నీవు తన వలనే ఇల్లు విడిచావని తెలుసుకొని దిగులుతో మంచమెక్కి ఉంది. తరువాత కొన్నాళ్ళకి చని పోయింది ఇకనాకు అక్కడ ఉండబుద్ధికాక ఇక్క డికి వచ్చి స్థిరపడ్డాను' అనిచెప్పారు కామయ్యగారు.

అత్తయ్య చనిపోయిందని తెలిసి చాలా బాధ పడ్డాడు వేణు

అప్పుడు కామయ్యగారు "పద బాబూ, నిన్ను పెంచిన ఆ మహానుభావుణ్ణి చూచి అతనిని అభి నందించాలి. నిన్ను ఇంత వాడిని చేసినందుకు అతని మేలు మరువలేనని చెప్పాలి. పద నాయనా' అన్నారు.

పద మామయ్యా నాన్నగారిని చూపిస్తాను అని వేణు బయలుదేరుతూండగా,

ఉండు నాన్న మాటలలో పడి బావకి కాఫీ ఇవ్వ లేదు అంది రాధ.

బావ అని రాధ అనగానే వేణుకి అపూర్వ మైన ఆనందానుభూతి కలిగింది ప్రేమ నిండిన కళ్ళతో రాధని చూచాడు.

త్వరగా కాఫీ పట్టుకురామ్మా అని అన్నారు కామయ్యగారు

రాధ లోపలికెళ్ళి నాలుగు ప్లేట్లలలో బిస్కెట్లు పెట్టి తెచ్చి వారి ముగ్గురికి ఇచ్చి తను ఒకటి తీసు కొని వేణూని తిను బావా అంది.

అని తింటూ ఉండగా నౌకరు కాఫీతెచ్చి టేబిల్ మీద పెటివెళ్ళాడు, రాధ అందరికీ కాఫీ ఇచ్చింది. కాఫీత్రాగుచుండగా కామయ్యగారికి వేణూ వివా హము జరిగిందేమో అడుగుదామని అడగబోయే సరికి ఉన్నట్లుండి నీరజ బావా మా అక్కను చూపించవా అంది.

మీ అక్క ఎవరు అని అంతలో అర్థం జేసు కొని ఇప్పుడు వెళ్ళుచున్నాముగా చూద్దువుగానిలే అన్నాడు వేణు

"అక్క అందంగా ఉంటుందా?' అంది నీరజ.

"నీకన్నా అందంగానే ఉంటుంది అన్నాడు నవ్వుతూ వేణు

'నా అందంగురించి నిన్నేమి చెప్పమనలేదులే" అని మూతి ముడిచింది నీరజ.

'ఇప్పుడు ఇంకా అందంగా ఉన్నావు అన్నాడు" వేణు ఎగతాళిగా.

నీరజ కోపంగా లేచి వెళ్ళబోయింది.

మీ అక్కను చూడవా అని పద మావయ్యా అన్నాడు వేణు.

అందరూ బయలుదేరారు వేణుని పెంచిన చల పతిరావుగారు వారిభార్య కాంతమ్మగారు వారిని సంతోషంగా ఆహ్వానించారు. వాళ్ళు మాట్లాడు కొనుచుండగా నీరజను, రాధను మేడమీదికి తీసు కెళ్ళాడు వేణు మీ అక్కను చూపిస్తాను అని. అక్కడ వేణు గదిలో వారికి రాధ ఛాయాచిత్రము కనిపించింది. దానిక్రింద ప్రియమైన అనూ అని రాసిఉంది.

అదిచూచి రాధ సిగ్గుపడింది.

"బావా నీకు అబద్ధంకూడా వచ్చన్నమాట" అంది నీరజ

ఏదో కొంచెము అన్నాడు వేణు

కొంచెమేమిటి బ్రహ్మాండంగా వేస్తే, నీకు నిజంగా పెళ్ళి అయిందని హడలిపోయాను నీవు నాకు అబద్ధము చెప్పినందుకు శిక్షఏమిటో తెలుసా. మా రాధ అక్కను, నీకు త్వరలో పెండ్లిచేయాలి అని అక్కడనుంచి పరిగెత్తింది నీరజ.

నీరజతోపాటు రాధకూడా వెళ్ళింది

వేణూ ఇద్దరిని నవ్వుతూ అనుసరించాడు.

✱